




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్ధిపేట

శుక్రవారం 08 ఆగష్టు 2025


### పరిమిషన్ లేకుండానే

# స్టేడియం నిర్మాణం!

**ప్రభుత్వ పరవాల లేకుండానే నిర్మాణానికి శ్రీకారం**

**రూల్స్ ఉల్లంఘన పై స్థానికుల ఆగ్రహం...**

**స్టేడియం నిర్మాణానికి అనుమతులు లేవని వెల్లడి!**





**గుమ్మడిదల మేజర్ న్యూస్...**

గుమ్మడిదల మండల కేంద్రంలోని కానుకుంట గ్రామంలో, గరుడ క్రికెట్ స్టేడియం ను, ఎలాంటి పర్మిషన్లు, లేకుండా ,వక్ర మార్గంలో నిర్మాణాలు చేపట్టారు. సర్వే నంబర్ 342, 275

మిగతా 2 లో..

### పుల్కల్ కస్తూర్బా పాఠశాల యందు

# విద్యార్థులతో కూలి పనులు

**కస్తూర్బా హాస్టల్ సిబ్బందితో విద్యార్థులతో మహిళలు చేయలేని పనులు చేపిస్తున్న ఎస్ఓ ఇందిరా......**

**హాస్టల్ స్కూల్ యందు పరిశీలించి చర్యలు తీసుకుంటాం ఎంఈఓ శంకర్ .....**



**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన పుల్కల్లో కస్తూర్బా బాలికల హాస్టల్ పాఠశాల యందు ఎస్ ఓ ఇందిరా విద్యార్థుల తో పారలు పట్టించి మొరము నెత్తులపై మోపించి క్రూరత్వంగా వారికి హాస్టలో పనులు చేపించడం వలన విద్యార్థులు ఎంత మనోవేదనకు గురవుతున్నారో చూస్తే తెలుస్తుంది

మిగతా 2 లో..

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ

# వైభవంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



2 లో..

# నేడు వరలక్ష్మి వ్రతం

శ్రావణమాసంలో వచ్చే ముఖ్యమైన పర్వమిది. శ్రావణ పూర్ణిమ ముందువచ్చే శుక్రవారం శ్రీ మహాలక్ష్మిని 'వరలక్ష్మి' పేరుతో అర్చించడం మన సాంప్రదాయం. సర్వవిధ సంపదలను అనుగ్రహించే వ్రతమిది. కలశాన వరలక్ష్మిని ఆవాహనచేసి షోడశోపచారాలతో పూజించడం ఈ వ్రతాచరణ విధి. స్త్రీలందరూ లక్ష్మీమయంగా అలంకరించుకొని అమ్మవారిని అర్చిస్తారు.

***వరలక్ష్మి వ్రత కథ (శ్రావణ శుక్రవారం కథ):***

ఒకనాడు పరమేశ్వరుడు కైలాస గిరియందు సకల మునిగణ సంసేవితుడైయున్న సమయంబున పార్వతీ దేవి వినయంబుగా, "ప్రాణేశ్వరా! స్త్రీలు సకలైశ్వర్యములు కలిగియుండుటకు ఆచరించదగిన వ్రతమేదియో సెలవీయు"దని కోరెను. అంతట పరమేశ్వవరుడు, "దేవీ! వరలక్ష్మి వ్రతమనునది స్త్రీలకు సౌభాగ్యమొసగును. దానిని శ్రావణమాసమందు పౌర్ణమికు ముందు వచ్చు శుక్లపక్ష శుక్రవారము నాడు చేయవలెను" అనెను.

అది విని యామె, "స్వామీ! ఆవ్రతం ఎలా



మిగతా 2 లో..

# మెదక్ జిల్లా కు 9964

# కొత్త రేషన్ కార్డులు మంజూరు

**కలెక్టర్ రాహుల్ రాజ్ - ఎమ్మెల్యే రోహిత్‌లు వెల్లడి**

**చిన్న శంకరంపేట మేజర్ న్యూస్**



2 లో..

# పరిమిషన్ లేకుండానే స్టేడియం నిర్మాణం!

(మొదటి పేజీ తరువాయి..)

లో ఐదు ఎకరాల , భూమిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా రిసార్టు , స్టేడియం నిర్మాణ పనులు, జోరుగా సాగుతున్నవి,

స్టేడియం నిర్వాహకులు నియమాల్ని ఉల్లంఘించి ఇష్ట రాజ్యాంగ, నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. విధి విరుద్ధంగా స్టేడియం నిర్మాణం, ప్రజల్లో ఆందోళన, బీదవాడు గృహం నిర్మించాలంటే పర్మిషన్ తప్పనిసరి అన్న అధికారులు, ఐదు ఎకరాల విస్తీర్ణం గల భూముల్లో స్టేడియం నిర్మిస్తుంటే అధికారులు ఎక్కడున్నారు, అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు,సంబంధిత పురపాలక, గ్రామపంచాయతీ, డి టి సి పి, హెచ్ఎండిఏ, సి ఆర్ డి ఏ, వంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నవి, స్టేడియం నిర్మాణం వల్ల చుట్టుపక్కల వ్యవసాయ భూములకు నీటి ప్రవాహం నిలిచిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు గుప్పుమని వినిపిస్తున్నవి, అధికారుల మౌనం పై, స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు, గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు.

**పర్యావరణ అనుమతులు లేవు:**

పెద్ద స్థాయిలో స్టేడియం నిర్మాణం జరుగుతున్న పర్యావరణ ప్రభావ పరిశీలన ఏఐఈ అనుమతులు పొందలేదని సమాచారం,కానుకుంట

**పంచాయతీ కార్యదర్శి:**

వివరణ కోరగా, గరుడ స్టేడియం, రిసార్టు , నిర్మాణ పనులను ఆపాలి అని నోటీసు కూడా జారీ చేశామని ఆమె తెలిపారు. గ్రామస్తుల వివరణ కోరగా, కానుకుంట గ్రామ చివారు ప్రాంతంలో ఐదు ఎకరాల విస్తీర్ణం గల భూముల్లో గరుడ స్టేడియం మరియు రిసార్టు నిర్మిస్తుంటే అధికారులు మాత్రం కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. దాదాపు స్టేడియం నిర్మాణం, రిసార్ట్ల నిర్మాణ పనులు కంప్లీట్ కావస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహ

# నేడు వరలక్ష్మీ వ్రతం

(మొదటి పేజీ తరువాయి..)

ఆచరించవలెనో సెలవీ"య వేడెను. మరియు, "ఆ వ్రతాన్ని మునుపు ఎవరాచరించి తరించారో తెలుపగోరెద" ననెను. అంతట పరమేశ్వరుడు "ఓ పడతీ! ఆ వ్రతకథను చెప్పెదను వినుము" అని కథ చెప్పెను.

పూర్వము మగధ రాజ్యమున కుండిన నగరమను నొక పురము గలదు. అది బహుసుందరమయిన పట్టణము. అందు చారుమతి యను ఒక సాధ్వి కలదు. ఆమె సద్గుణములకు మెచ్చి ఆదిలక్ష్మి ఆమె స్వప్నమున ప్రత్యక్షమై ఆమెతో, "చారుమతీ! నీసధ్గుణములకు నేను మెచ్చితిని నీకు కావలయు వరములనొసగు తలంపు నాకు కలిగెను. కావున నీవు శ్రావణ పౌర్ణమి ముందు వచ్చు శుక్రవారమునాడు వరలక్ష్మీ వ్రతము చేయుము. అప్పుడు నీవు కోరిన కోరికలను దీర్చెద" నని చెప్పి మాయమయ్యెను. వెంటనే ఆమె మేల్గాంచి, తన స్వప్న వృత్తాంతము తన భర్తకు నివేదింప నతడునూ మిగుల సంతోషించి ఆమెనా వ్రతమును చేయుటకు ప్రోత్సహించెను. ఆస్వప్న వృత్తాంతము తెలిసిన ఆ పట్టణ స్త్రీలు శ్రావణమాసం కొరకు ఎదురుచూచుచుండిరి. అంతలో శ్రావణమాసము వచ్చెను. అంతట చారుమతి వారందరితో కలసి నిర్ణీత దినమున స్నానాదులు ఆచరించి, ఒక చోట ఆవు పేడతో అలికి, బియ్యముతో మంటపమేర్పరచి మఱ్ఱిచిగుళ్ళు మొదలగు పంచ పల్లవులతో కలశంబేర్పరచి, అందు వరలక్ష్మిని ఆవాహనం చేసి, సాయంత్రమైనంత నధిక భక్తితో

*లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాంఽ శ్రీ రంగథామేశ్వరీం*
*దాసీభూత సమస్తదేవ వనితాంఽ లోకైక దీపాంకురాం*
*శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవఃఽ బ్రహ్మేంద్ర గంగాధరాం*
*త్వాం త్రిలోక్య కుటుంబినీం సరసిజాం వందేముకుందప్రియాం*

అని స్తుతించి, తొమ్మిది రంగులు గల తోరణము కుడిచేతికి గట్టుకొని, యధాశక్తిని లక్ష్మీదేవికి ఫలభక్ష్య పానీయ పాయసాదులు నైవేద్యముగా సమర్పించి, ప్రదక్షణ మొనర్చెను. అట్లు వారు ప్రదక్షణము చేయుచుండగా ఘల్లు ఘల్లు మని ధ్వని వినిపించుటచే వారు క్రిందకి చూడగా వాళ్ళ కాళ్ళకు గజ్జెలు, అందెలు మున్నగు ఆభరణములు కనిపించెను. కానీ భక్తి తప్పక వారు రెండొవసారి ప్రదక్షణము చేయగా వారి హస్తములు నవరత్నఖచిత కంకణ సుందరము లయ్యెను. మూడవ ప్రదక్షణము చేసిన వెంటనే వారి యిండ్లు సకల సంపత్సమృద్ధము లయ్యెను. పిమ్మట చారుమతీ వ్రతము చేయించిన బ్రాహ్మణులకు యధావిధిగా యధాశక్తిని దక్షిణ తాంబూలాదుల నొసంగి సంతుష్టిని చేసి పంపి, వ్రత ప్రసాదములను బంధుమిత్రాదులకు పెట్టి, తానునూ భుజించి, సుఖముగా నుండెను. ఆమె లోకోపకారముగా నిట్టి వ్రతమును జేయించినందులకు ఊరిలోనివారందరూ ఆమెను వేనోళ్ళ బొగడిరి. నాటి నుండి స్త్రీలందరూ ఆ వ్రతమును ప్రతి సంవత్సరమూ చేయుచుండిరి. ఆ వ్రతమును అన్ని వర్ణముల వారునూ జేయవచ్చును. ఆ వ్రతాచరణము వలన వరలక్ష్మీ ప్రసాదము కలిగి సకల కార్యములందునూ విజయము చేకూరును..

# చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై బైక్ ర్యాలీ.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు ఆధ్వర్యంలో గురువారం దూల్మిట్ట మండలంలోబైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో గల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తి బురుజు వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి అమరుల పోరాట స్ఫూర్తితో మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని మరిచిపోయిందని అన్నారు. గతంలో రెవెన్యూ డివిజన్ గా ఉన్న చేర్యాల నేడు చేర్యాల అస్తిత్వాన్ని కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చి చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఆకాంక్షిస్తూ ఈనెల 25నదుద్దెడ క్రాస్ వద్ద తలపెట్టిన రాస్తారోకోని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేంతవరకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, ఆముదాల మల్లారెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, సుంకరి మల్లేశం, మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, నాగిళ్ల తిరుపతిరెడ్డి, ఆలేటి యాదగిరి, బర్మ రాజ మల్లయ్య, జంగిలి కమలాకర్, నాచగోని వెంకట్ గౌడ్, ఇర్రి రాజిరెడ్డి, బూరుగు సురేష్ గౌడ్, శివ గారి అంజయ్య, నల్లగొప్పుల రాములు, ఇమ్మడి సంజీవరెడ్డి, భాస్కర్ రెడ్డి, శెట్టే ఐలయ్య, రాగుల బాల్ నర్సయ్య, స్వర్గం లక్ష్మయ్య, నందన బోయిన నరసింహులు, ఒగ్గు శ్రీశైలం, నారదాసు రమేష్, ఇన్నారెడ్డి, కోడెం యాదగిరి, జేఏసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు శాఖల వారీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం రోజున కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈసారి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తి కనపడేలా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, స్టాళ్ళ ఏర్పాటు చేయాలని, ముఖ్య అతిథి ప్రసంగం సిద్ధం చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విచ్చేసే అతిథులకు, విద్యార్థులకు, మీడియా వారికి, జిల్లా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని శ్యామియానా, సీటింగ్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ పరిశీలించి స్వాతంత్ర దినోత్సవ వేడుకల కొరకు గ్రౌండ్ ను సిద్ధం చేయాలని, వేడుకల సందర్భంగా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిద్దిపేట డిఎస్పి రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కు 9964 కొత్త రేషన్ కార్డులు మంజూరు

జిల్లావ్యాప్తంగా 9964 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు గురువారం చిన్న శంకరంపేటలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజులు కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కొత్తగా మంజూరైన రేషన్ కార్డులకు సెప్టెంబర్ నెల నుండి సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు చిన్న శంకరంపేట మండలానికి 846 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ చిన్న శంకరంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారుఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి సివిల్ సప్లై అధికారి నిత్యానందం తాసిల్దార్ మాలతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు నాయకులు పాల్గొన్నారు

# చెరువులను పూడ్చిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

కోహెడ మేజర్ న్యూస్:మండలం సముద్రాల గ్రామంలో గాండ్ల వారి కుంట ను కొందరు ప్రవేట్ వ్యక్తులు కట్టని తొలగించి, కుంటను పూడ్చారు. పై విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఈరోజు సముద్రాల గ్రామంలో సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ మిషన్ కాకతీయ పెట్టి చెరువులు పూడిక తీసి రైతులకు నీరు ఇస్తే ప్రస్తుత ప్రభుత్వ నేతలు చెరువులను పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని చెప్పారు. అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కట్టను పునర్నిర్మించాలని కట్టకు పెట్టిన హరితహారం ఈత చెట్లను నాటించి దీనికి కారకులైన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు చాడ శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు కొల్ల రాంరెడ్డి,గోపగోని సుభాష్,అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పిట్టల గూడెం ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోగల పిట్టలగూడెంలో నివసిస్తున్న ప్రజల సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ అన్నారు. గురువారం బిజెపి మండల అధ్యక్షులు మొకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో పిట్టలగూడెంలో నెలకొన్న సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పిట్టలగూడెం లో నివసిస్తున్న ప్రజలకు కనీస వసతులు లేవని అన్నారు. ఉండడానికి ఇల్లు లేక కొంతమంది ప్రజలు గుడిసెలలో నివసిస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు ప్రజలు విష సర్పాల బారిన పడుతున్నారని గూడెంలో పాముకాటుకు గురికాని కుటుంబం లేదని ఆయన అన్నారు. మురికి కాలువలు లేక రోడ్లమీద మురుగునీరు ప్రవహిస్తు గూడెం వాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. గూడెంలో కనీసం ఏ ఒక్కనాడు కూడా హెల్త్ క్యాంపులు నిర్వహించిన దాఖలాలు లేవని అన్నారు. గూడెం వాసులు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి గూడెం వాసుల సమస్యలు పట్టనట్టుగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. గూడానికి రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో రోడ్డు మరమ్మత్తుల కోసం పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడంతో రవాణా సౌకర్యం లేక గూడెం వాసుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే పిట్టల గూడెంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పిట్టలగూడెం ప్రజలతో కలిసి బిజెపి,బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున

# జగద్గురువుల అనుష్టానం లో గరికపాటి ప్రవచనం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం చౌకీమఠం, శ్రీ జగద్గురు పంచాయతీ ఆగస్టు 4 నుండి 8వ తేదీ వరకు నిర్వహించబడుతున్న కాశీ జగద్గురువుల శ్రావణమాస ధర్మ ప్రచార, అనుష్టాన, ప్రవచన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు డాక్టర్. గరికపాటి బసవ నరసింహారావు గారు ప్రవచనం గావించారు. గరికపాటి నరసింహారావు గారు శ్రావణమాసంలో జగద్గురువుల సామూహిక ఇష్ట లింగార్చన ప్రవచన కార్యక్రమంలో శివనామ మహత్యము గురించి ధార్మిక ప్రవచనాన్ని అందజేశారు. పవచన అనంతరము జగద్గురువులు గరికపాటి నరసింహారావు దంపతులకు మంగళ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీల మల్లన్న మాట్లాడుతూ సమాజంలోని భక్తుల్లో భక్తి భావనను పెంపొందింప చేసేందుకు సంవత్సరంలో ఒకసారైనా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ధార్మిక ప్రవచన ఖాతాలచే ప్రవచనాలు ఇప్పించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జగద్గురువుల మంగళ ఆశీస్సులు అనంతరం సమాజ సభ్యులు గరికపాటి నరసింహారావు గారి దంపతులకు పూలమాల శాలువా వస్త్రాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో శివాచార్యులు గురు సిద్ధ మణికంఠ శివాచార్య, జ్ఞాన సిద్ధ ఓంకార్ శివాచార్య , అర్చకులు,మరియు సమాజం ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం ఉపాధ్యక్షులు కోవిరి విజయకుమార్ ,గంతల బసవరాజ్, సి. హెచ్ రాములు మరియు రేణుక ఆచార్య మహిళా మండలి సభ్యులు సమస్త భక్తజనులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నంగునూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆప్యాయంగా తమ తోబుట్టువులకు స్నేహితులకు రాఖీ కట్టి నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తపస్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థులు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం పుణ్యభూమి అని, ఈ పుణ్యభూమిలో జన్మించడం పూర్వజన్మ సుకృతమని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడడానికి మనందరం పాటుపడాలని ఆకాంక్షించారు. తపస్ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ భారతదేశం సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు నిలయమని, వాటిని మనందరం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు అనుముల వీరేశం, కత్తుల రాంరెడ్డి, రాగుల వీరారెడ్డి, దుద్దెడ పరశురాములు, శ్రీనివాస్, చేర్యాల సతీష్, బొజ్జ చంద్రకాంత్, ధీకొండ గోవర్ధన్, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు.....

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.......**



మండల కేంద్రంలోని అంగన్వాడీ సెక్టార్లో తల్లిపాల వారోత్సవాలు మరియు రక్షాబంధన్ కార్యక్రమాలను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పర్యవేక్షకులు రేణుక మాట్లాడుతూ తల్లి పాలు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కలుగజేస్థాయని అన్నారు. తల్లి పాలతో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు సూచించిన విధంగా గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులతో సందడి సందడిగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు నేను నీకు రక్షా నీవు నాకు రక్షా అంటూ ఒకరికి ఒకరు రక్షాలను కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పున్నమ్మ ,ప్రేమలత, బుజ్జమ్మ ,రేణుక, రేనమ్మ తో పాటు తల్లులు గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా అందని భగీరథ కార్మికుల వేతనాలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



సకాలంలో జీతాలు రాక అవస్థలు పడుతున్న భగీరథ కార్మికులు,సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని పాంపాడ్ మిషన్ భగిరథలో పని చేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు అంటు సకాలంలో వేతనాలు ఇప్పించండి అని గురువారం మండల ప్రత్యేక అధికారి జగదీష్ కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ప్రత్యేక అధికారి జగదీష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న వేతనాలను సకాలంలో చెల్లించేలా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యులే చూస్తానని హామీ ఇచ్చారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన చుక్క లక్ష్మయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తప్పెట శంకర్ లక్ష్మయ్య కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు గురువారం లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దబ్బెడ మహేశ్, కాయితి రమేశ్, పోతరబోయిన రమేశ్, రామారం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం శ్రావణమాసం బోనాలు సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప

రామచంద్రపురం మేజర్ న్యూస్



ఈ అదివారం నాడు జరగనున్న శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీశ్రీశ్రీ ఐదుగుళ్ళ పోచమ్మ తల్లి బోనాలు,శ్రీనివాస్ నగర్ కాలనీ 12 వ బ్లాక్ లో ఉన్న బోనాలు,సొమ్మన్న గుడి ఆవరణంలో ఉన్న అమ్మవారి బోనాలు,4,5 వ బ్లాక్ లో ఉన్న పోచమ్మ బోనాలు గురించి ఏర్పాట్లను పరిశీలించి,ఆలయ పరిసరాలలో జీహెచ్ఎంసి సానిటేషన్ సిబ్బందితో దగ్గర ఉండి శుభ్రం చేయిస్తున్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.అలాగే జరుగుతున్న లైటింగ్ పనులను కూడా పరిశీలించడం జరిగింది.

## విద్యార్థులు రక్షాబంధన్ వేడుకలు:

కొల్చారం మేజర్ న్యూస్............



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు స్కూల్ విద్యార్థులు ఒకరికొకరు రాకి కట్టుకొని నేను నీకు రక్ష నీవు నాకు రక్ష అంటూ రాఖీని తట్టుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కొల్చారం బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, కొల్చారం గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు తమ్మలి సంతోష్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు రాజు గారి కృష్ణ, మైనార్టీ మోర్చా ఎండి ఖలీల్, బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం.

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్

సదాశివపేటలోని చేనేత సహకార సంఘ భవనం నందు అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్ మరియు వారి కార్యవర్గము ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇట్టి కార్యక్రమంనకు సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చేనేత కార్మికుల గురించి మాట్లాడుతూ వారికి పింఛన్లు అరులైన వారికి మంజూరు చేయిస్తానని తెలిపారు. సంఘము ఉపాధ్యక్షులు గడిల గణేశం మేనేజర్ చిలువరి వెంకటేశం సభ్యులు గోనశంకర్ చిలువరి రచన మునిపల్లి రమేష్ పోలా ప్రభు అడ్డగట్ల మనోహర్ శ్రీ మార్కండేయ మందిరం చైర్మన్ చిలువరి రవికుమార్ జగదీష్ గుజ్జరీ ఆంజనేయులు పద్మ మాణిక్యం మధునాల నర్సింలు, భీమనపల్లి నర్సింలు కొంగరి ప్రభు అమృతం స్వామి గడీల ప్రభాకర్ రుమాల్ల కృష్ణ ఏ శంకర్ గుజ్జారి నర్సింలు గంజి అంబదాసు చీకటి అంబయ్య కర్ణాటక అమృతం గంగారం చంద్రమౌళి రామచందర్ చేనేత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగింది.



# ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం

## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం - సూపర్వైజర్ దేవకళ



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :** కౌడిపల్లి మండల కేంద్రంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) లో భాగంగా గురువారం సూపర్వైజర్ దేవకళ, ఏఎన్ఎం శిరోమణి, ఆశా వర్కర్ నవనీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రత్యేక మాన్సూన్ డ్రైవ్ వంటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంటి ఆవరణలో ఎక్కడ నీటి నిలువలు ఉంచరాదని అలా ఉంచితే దోమల బెడద, నిల్వ ఉన్న నీటిలో ఎంటమాలజీ, యాంటీలార్వా వంటివి తయారై విషజ్వరాలు సోకే అవకాశాలు ఉంటాయని తెలిపారు. మారుతున్న వాతావరణ నేపధ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ చూచించారు. మురుగు కాల్వలను శుభ్రం చేసి నీరు నిలిచిపోకుండా చర్యలుతీసు కోవాలని అన్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బుట్టల్లోనే వేయాలని కాలని వాసులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్, కారోబార్ ఎల్లం పాల్గొన్నారు.

## 90 మంది వ్యవసాయదారులతో ముఖాముఖి పరిశీలన.

వట్టిపల్లి .సూర్య మేజర్ న్యూస్.



వట్టిపల్లి మండలంలోని షాహెద్ నగర్ గ్రామంలో గురువారం నాడు జిల్లా ఎడి శ్రీనివాస్ ,మండల ఎమ్మార్వో చంద్రశేఖర్ ,ఎం సి మురలీధర్, ఆధ్వర్యంలో వ్యవసాయదారులతో సమావేశము ఏర్పాటు చేసినారు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా డ్రోని సర్వే. భూముల, సర్వే ఇంతకు పూర్వ మెనిర్వహించినారు. .కొందరు రైతులు ఏ కారణంగా భూములు చూపిం చలేకపోయారు. కబ్జాలో ఉండి పట్టాలో లేని వారు కొందరు. పట్టాలో ఉండి కబ్జాలో లేని వారు కొందరు. సంక్లిష్టమైన సమస్యలను పరిశీలించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. రైతులు సమస్యలను విన్నవించుకున్నారు. అతి తొందరలో మొత్తం సర్వే పూర్తి చేస్తామని ఏడి శ్రీనివాస్ అన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకూడదు అన్నారు. ఎవరి భూములు ఎవరు లాగుకునే ప్రసక్తి ఉండదు అన్నారు. ఈ సమావేశంలో ఏడి శ్రీనివాస్ తో పాటు ఎంఆర్ఓ చంద్రశేఖర్, ఎంసీ,మురళీ, గిర్ధవర్ రాహుల్ ,రైతులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యకు బిజెపి నేతల

# మహా సంపర్క్ పాదయాత్ర...

## గ్రామీణ సమస్యల పరిష్కారానికి బిజెపి పోరాటం..

**గుమ్మడిదల మేజర్ న్యూస్** గుమ్మడిదల మండల కేంద్రం లోని కానుకుంట గ్రామం నుండి, గుమ్మడిదల వరకు బిజెపి నాయకులు, మహా సంపర్క్ అభియాన్ పాదయాత్ర నిర్వహించారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పిలుపుమేరకు మండల అధ్యక్షుడు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కావలి. ఐలేష్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షురాలు, పిలుపు మేరకు గురువారం గుమ్మడిద మండల కేంద్రంలోని బిజెపి నాయకులంతా, కలిసి మహా సంపర్కు అభియాన్ మహా పాదయాత్ర నిర్వహించారు.గుమ్మడిదల నుండి కానుకుంట, వరకు రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో పెద్దపెద్ద గొయ్యిలు, ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయి,న్ని ప్రభుత్వాలు మారిన కానుకుంట రహదారి రూపురేఖలు మారడం, లేదు అని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల అభిప్రాయాలు, సేకరణ చేస్తామని ఆయన తెలిపారు.గత పాలకుల హయంలో జరిగిన వైఫల్యాలను ప్రజల్లోకి, తీసుకువెళ్లి ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కానుకుంట, రోడ్డు నాలుగు లైన్ల, రోడ్డును నిర్మించాలి అని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజన లక్ష్మీ, అనిత, రవీందర్ రెడ్డి రాజిరెడ్డి, మంబాపూర్ యాదగిరి, జనార్దన్ రెడ్డి బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత........

మిరుదొడ్డి, మేజర్ న్యూస్......



మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి స్కూల్ లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న చెక్క బాలమణి భర్త చెక్క బిషపతి వ్యవసాయ పనుల నిమిత్తం పొలం పనులకు వెళ్లి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులకు పాఠశాల కరస్పాండెంట్ , తోటి ఉపాధ్యాయులు గురువారం రోజున 10000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతునికి వయో వృద్ధురాలైన తల్లి,ఒక కూతురు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.పిల్లలను , వయో వృద్ధురాలైన తల్లి నీ చూసి కన్నీరుపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ చిన్న వయస్సులోనే అకాల మరణం చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అందరితో కలుపుగోలుగా ఉంటూ గ్రామస్థుల మన్ననలు పొందిన వ్యక్తి తీరని లోకాలకు వెళ్ళిపోవడం పలువురి హృదయాలను కలచి వేస్తుందంటూ ఉపాధ్యాయులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, సంపత్,తిరుమల రాణి,మంగ,స్వప్న, జ్యోత్స్న,తార తో పాటు సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

## సీ సీ ఆర్ టీ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఉద్యానవనం ఏర్పాటు.

దుబ్బాక మేజర్ న్యూస్:



సీసీఆర్ టీ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణా ఆదర్శ పాఠశాల లచ్చపేట లో జూన్ జులై నెలలలో పుట్టినరోజు జరుపుకున్న విద్యార్థుల పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు ఉద్యానవనం ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ ఆర్ టి క్లబ్ కన్వీనర్ రాదారి నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ గార్డెన్ ఏర్పాటు వల్ల విద్యార్థులలో పర్యావరణము పట్ల ప్రేమ కలుగుతున్నదని తెలిపారు. వాటికి రక్షణ చూడాలని వాటికీ రక్ష కట్టి వృక్ష భందన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు తయారు చేసిన రాఖి నిర్వహించడం పట్ల వారికి ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మదన్ మోహన్ నరేష్ పాల్గొన్నారు.

## పరామర్శ

నారాయణఖేడ్ మేజర్ న్యూస్



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ చాప్ట(బి) గ్రామానికి చెందిన బాబురావు కుమారునికి హైదరాబాదులోని ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బుధవారం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల ను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# తహసిల్దార్ భవన నిర్మాణం త్వరలో పూర్తి చేస్తాం

- పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని ఎన్నో పనులు చేశాం
- రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే రోహిత్ రావు



రామాయంపేట మేజర్ న్యూస్

త్వరలోనే రామాయంపేటలో నూతన తహసిల్దార్ భవన నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం రామాయంపేట రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా వేదికపై, తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ, ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకోవడం వల్ల రికార్డులు తడిచిపోతున్నాయని, విధులు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. ఈ విషయమై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులుగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం తహసిల్దార్ భవన నిర్మాణం చేయలేకపోయిందని, తమ ప్రభుత్వం ఈ పనిని పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. అంతకుముందు వేదికపై ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలుగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చిందని చెప్పారు. అంతేకాకుండా, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిం దన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో సాజీలోధిన్, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి సహా పలువురు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ధర్నాలో పాల్గొన్నా ఖేడ్ ఎమ్మెల్యే డా.పి సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్

తెలంగాణ రాష్ట్రలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లు ను కేంద్రం ప్రభుత్వం ఆమోదించాలి అని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అందుకు ఢిల్లీ లో తెలంగాణ ప్రజాప్రతినిధులతో కలిసి ధర్నా చేస్తున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మరియు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని భావిస్తున్న తరుణంలో బిల్లు కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టడం జరిగింది అయినా గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ సోదరి సోదరీమణులందరూ ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ అమలు చేయాలని చూసి క్యాబినెట్ ఆమోదించే గవర్నర్ గారి దగ్గరికి పంపడం జరిగింది.కానీ గవర్నర్ గారి ఆమోదం ఇంకా లభించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజ్ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ సభ్యులు బీసీ సంఘాల సభ్యులు అందరూ కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ధర్నా చేయటం జరుగుతుంది ఆ తర్వాత ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ని కలిసి బీసీ బిల్లు ఆమోదించడానికి సహకరించాలని కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు మరియు బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

నారాయణఖేడ్ మేజర్ న్యూస్

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో గల ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ లు ముజామిల్, భూపాల్, బక్షిరామ్ మండల పార్టీ యువత ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, నర్సింలు యాదవ్, అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గోపాల్, నాయకులు సురేష్ అశోక్ రెడ్డి, గణపతి, తదితరులు పాల్గొన్నారు



# గౌరవెల్లి ప్రాజెక్టుకు మోక్షం ఎప్పుడు

## గౌరవెళ్ళి ప్రాజెక్టును పట్టించుకోనని మంత్రి పొన్నం ప్రభాకర్!

**కోహెడ మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భీమ్ రెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ ..గౌరవెల్లి ప్రాజెక్ట్ ట్రయల్ రన్ అయి నేటికీ మూడు సంవత్సరాలు అయినది మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కేసీఆర్ హరీష్ రావు గారల సారధ్యంలో ఇక్కడి మెట్ట ప్రాంత రైతుల కోసం ఒక టి ఎం సి గా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరైన దానిని మాజీ ఎమ్మెల్యే 8 టీఎంసీల ప్రాజెక్టు గా నిర్మాణము పూర్తి చేయించి తేదీ 7/8/2022 రోజున ట్రయల్ రన్ చేసి ప్రాజెక్టులో కాళేశ్వరం నీటిని వదిలారు.కాలువలు కూడా పూర్తి చేయించి ఇక్కడి రైతుల పొలాల్లో నీరు పారించాలని దృడ సంకల్పంతో కాలువలు మొదలుపెట్టే సమయంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసి ఈ ప్రాజెక్టును అడ్డుకోకపోతే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని అట్టి ప్రాజెక్టులో కొద్దిమంది ముంపు బాధితులను రెచ్చగొట్టి కోర్టులో కేసు వేయించి ప్రాజెక్టు కాలువ పనులను ఆపు చేయించినారు.తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇట్టి ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఇక్కడి రైతాంగానికి నీరు ఇవ్వకుండా వేసిన పంటలు ఎండిపోతున్న స్థానిక మంత్రి పట్టించుకోకుండా రైతలకు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నారు.హుస్నాబాద్ కు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్ గత మార్చిలో బడ్జెట్లో మన గౌరవెల్లి ప్రాజెక్టుకు 437 కోట్లు మంత్రివర్గంలో మంజూరైనట్టు తెలిపినారు దీనితో ప్రాజెక్టు పూర్తి అయితుందని రైతులతో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు చేశారు.బడ్జెట్లో కేటాయించిన 437 కోట్ల రూపాయలకు ఎక్కడ కూడా నాలుగు తట్టల మట్టి కూడా తీయలేదు ఇప్పటికైనా హుస్నాబాద్ మెట్ట ప్రాంత రైతుల కలల ప్రాజెక్టు పూర్తి చేయాలని లేకపోతే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప చెల్లుమనిపించేలా తీర్పు ఇవ్వాలని కోరుచున్నాను.



# పార్లమెంటులో బీసీ బిల్లును అమలు చేయాలి..

### ఈడబ్ల్యూఎస్ బిల్లు అమలుకు రాని ఆటంకి..
### బీసీ బిల్లు అమలుకు ఆటంకం ఎందుకు..?
### బహుజన లేబరల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీరాం రామకృష్ణ ప్రభు..



**దుబ్బాక మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ప్రేమ ఉంటే పార్లమెంట్ లో బీసీ బిల్లు అమలు చేసి 42 శాతం అమలుకు అవకాశం కల్పించాలని బహుజన లేబరల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీరాం రామకృష్ణ ప్రభు అన్నారు. దుబ్బాకలో గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి మంత్రులుగా ఉన్న బండి సంజయ్ కిషన్ రెడ్డి లు తెలంగాణ రాష్ట్ర బీసీ లకు సమాధానం చెప్పాలన్నారు,ఈడబ్ల్యూఎస్ కోటా 10శాతం అమలుకు రాని అడ్డంకి. బీసీ బిల్లు అమలు కు ఎందుకు నోచుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, అగ్ర వర్ణాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా పలుకుబడి వున్నారని వారి కి పది శాతం ఈడబ్ల్యూఎస్ బిల్లు అమలుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆనాటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అడ్డంకి లేకుండా ఈడబ్ల్యూఎస్ బిల్లు ను అమలుకు నోచుకోవడం జరిగిందన్నారు. ఏనాడైనా ఈడబ్ల్యూఎస్ అమలుకు దీక్షలు ధర్నాలు జరగలేదని ఎలాంటి అడ్డంకి కూడా జరగలేదని అన్నారు. ఈ రోజు వెనకబడిన బీసీ లు తమ హక్కుల సాధన కోసం 42 శాతం బిల్లు అమలుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నేతృత్వలోని అసెంబ్లీ లో బీసీలకు 42 శాతం అమలు చేయాలనీ ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో బీసీ మేదావులు విద్యావేత్తలు ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాలని అన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తాతో పాటు ఎస్సీ ఎస్టీ మైనారిటీలం అందరం ఏకమై తగిన గుణపాఠం కేంద్ర ప్రభుత్వానికి చెబుతామని హెచ్చరించారు,రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం రాబోతుందని ఇప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీ, మైనారిటీ లు ఏకం కావాలని పిలుపు నిచ్చారు, రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమంకు శ్రీకారం చూడతమని నేడు బహుజనులు ఏకమయ్యే రోజులు దగ్గర కు వచ్చిందని ఆయన అన్నారు.అప్పుడు దుబ్బాక ప్రజలు ఎమ్మెల్యే గా రఘునందన్ రావు కు అవకాశం కల్పించారని అదే దుబ్బాక ప్రజలు ఎంపీ గా కూడా కేంద్ర ప్రభుత్వానికి వారధిగా అవకాశం కల్పించిన ప్రజలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె కూల్చడం పెద్ద పని కాదని అన్నారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ప్రేమ చిత్తశుద్ధి ఉంటే 42 శాతం బీసీబిల్లు అమలుకు పార్లమెంటులో బీసీ బిల్లు అమలుకు ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ప్రజా ప్రతినిధులు గడ్డం నందు ఉపేందర్ కాస్తి శ్రీనివాస్ వెంకట్ చారి రాజేందర్ సత్య నారాయణ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## దుబ్బాక పట్టణంలోని కాశీ విశ్వనాథ స్వామి దేవాలయాన్ని సందర్శించిన...తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లి నాయకం..

**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక పట్టణంలోని ప్రాచీన దేవాలయం కాశీ విశ్వనాథ స్వామి ఆలయ పునర్నిర్మానంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయకందేవాలయాన్ని సందర్శించి దేవాలయ నిర్మాణం కొరకు చేయవలసినటువంటి కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు. అతి త్వరలోనే ఆలయ పునర్నిర్మానం కావాలని ఆ భగవంతుని ఆశీస్సులు దుబ్బాక ప్రజలపై ఉండాలని ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల దేవేందర్ మచ్చ శ్రీనివాస్ గ్రామ పెద్దలు రొట్టె రాజమౌళి పంతులు వడ్లకొండ శ్రీధర్ సుభాష్ రెడ్డి గన్నె బుచ్చిరెడ్డి అనంతల శ్రీనివాస్ తునికి సురేష్ అంజిరెడ్డి వడ్ల రాజు పల్లె బోస్ మల్లు గారి నరసింహారెడ్డి గ్రామ పురోహితులు వేలేటి జయరామశర్మ వారి కుమారులు రామకృష్ణ శర్మ పాల్గొన్నారు.

## నయనానందమయం జగద్గురువుల పాదపూజ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట పట్టణంలో వీరశైవ సమాజం చౌకి మఠం శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ నందు శ్రీ మధ్ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డా. చంద్రశేఖర్ శివాచార్య మహా స్వామి వారి శ్రావణమాస ధర్మ ప్రచార అనుస్థాన జన్మదిన వేడుకలో భాగంగా నాల్గవ రోజు జగద్గురువుల వారి ఇష్టలింగా పూజ పాదపూజ నయనానందకరంగా జరిగింది. ఈరోజు జగద్గురువుల సామూహిక ఇష్ట లింగార్చన మరియు పాదపూజ కార్యక్రమం అనంతరము ప్రవచన కార్యక్రమంలో గౌరవనీయులు వేదమూర్తి శ్రీ సాంబశివశర్మ వికారాబాద్ మరియు విశ్వనాథం స్వామి ఇరువురు ధార్మిక సందేశాన్ని భక్తులకు అందజేస్తూ సాంబశివశర్మ గారు సదాశివపేట సదాశివ మయం సదాశివుడు కొలువైయున్నటువంటి క్షేత్రము ఈ సదాశివపేట కాశీలో విశ్వనాథుడు సదాశివపేటలో సదాశివుడు ఎల్లప్పుడూ కొలువై ఉంటారని అన్నారు. విశ్వనాథం స్వామి ప్రతి వీరశైవుడు లింగ దారుడై ప్రతినిత్యము లింగపూజ చేసుకోవాలని చెప్పారు. ఈరోజు జగద్గురువుల ఇష్ట లింగపూజ మరియు పాదపూజ సేవా కార్యక్రమంలో మఠం రాజన్న స్వామి దంపతులు ,దూది రామశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొని జగద్గురువుల ఆశీస్సులు పొందినారు.ఈ కార్యక్రమంలో శ్రీ గురు సిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వామి, శ్రీ జ్ఞాన సిద్ధ ఓంకార్ శివాచార్య స్వామి, సంగారెడ్డి జిల్లా అర్చక బృందం, వికారాబాద్ శ్రీ సాంబశివశర్మ శిశ్య బృందం, సమాజం అధ్యక్షులు చీల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం గౌరవ సభ్యులు అర్చక పురోహితులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు పంటల దశల ఆధారంగా మాత్రమే యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని... దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య...

**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక మండలం లోని పి ఏ సి ఎస్ సొసైటీ ని ఫెర్టిలైజర్స్ షాపులను దుబ్బాక డివిజన్ ఏ డి ఏ కాంపాటి మల్లయ్య గురువారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అందించడం జరుగుతుందని రైతులందరు సహకరించాలన్నారు. పంటల దశలను బట్టి యూరియాను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పంటలకు ఒకే విడత లో పూర్తిగా సరిపడా యూరియాను ఒకేసారి తీసుకుపోదామని రైతులు అడగడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. యూరియా ఎక్కువ గా వాడడం వల్ల భూసారము క్షీణించి చీడపురుగులు ఉదృతి పెరిగి దిగుబడులు తగ్గుతాయని తెలిపారు. దుబ్బాక మండలం లో 6 డి సి ఎం ఏ 2 హాకా సెంటర్లు, మన గ్రోమోర్ సెంటర్, పి ఏ సి ఎస్ సొసైటీ ద్వారా రైతులకు యూరియా నిరంతరంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు, యూరియాకు బదులు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని సూచించారు.నానో యూరియా వాడడం వల్ల భూమిలో రసాయనాలు పడవని మొక్కకు అవసరం ఉన్న రసాయనాలు మాత్రమే అందుతాయని దీనివల్ల రైతులకు దిగుబడి పెరుగుతుందన్నారు.నానో యూరియాతోపాటు చీడపురుగుల మందు పిచికారి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.ఒకసారి నానో యూరియా వాడితే దాదాపుగా 20 నుంచి 25 రోజుల వరకు సామర్థ్యం పంటలపై ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ ప్రవీణ్ ,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.










## ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

## మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండలానికి సంబంధించి 254 మంది నూతన రేషన్ కార్డు లబ్ధిదారులతోపాటు 1338 ఆడింగ్ రేషన్ కార్డు పత్రాలను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని. రానున్న మూడేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయక లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించక, డబుల్ బెడ్రూమ్, దళిత బంధు, బీసీ బందు, పేరిట దోచుకోవడం దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారే కాని ప్రజలకు ఏం చేసింది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులను అందించి సన్న బియ్యాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతలలో చేసి చూపించే ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి, ఆర్ ఐ లు ఇమాద్,ప్రీతి,ఏవో సోమలింగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కోమ్మట బాబు, పంజా మహేందర్, యూత్ అధ్యక్షులు రామ చందర్ నాయక్, జిట్టి మారుతి,బాజా రమేష్, భాజా రమేష్,వినోద్, శ్రీనివాస్, ఋషికేశ్, గరుగుల శ్రీనివాస్, అంజిరెడ్డి, లక్ష్మణ్ గౌడ్, బోయిని చంద్రం, కాస రాజేశం,బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కు ఘన స్వాగతం



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల బిఅర్ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు కు మండల కేంద్రం లో గురువారం ఘన స్వాగతం పలికారు. మెదక్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు ధర్నా కార్ర్యమానికి వెళుతున్న నేపథ్యంలో నాయకులు స్వాగతం పలకడం జరిగింది. మాజీ మంత్రి హరీష్ రావు తోపాటు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సారా రామా గౌడ్, ఎం పి పి రాజు నాయక్, మాజీ వైస్ఎంపిపి నవీన్ కుమార్, మాజీ సర్పంచులు కిషోర్ గౌడ్, మహిపాల్ రెడ్డి , మధుసూధన్ రెడ్డి, పురుషోత్తం, నాయకులు చిలుముల దుర్గా రెడ్డి, పోల నవీన్ కుమార్, సందీప్ కుమార్, నాయికోటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**మద్దూర్/మేజర్ న్యూస్....**




మండలంలోని కూటిగల్ గ్రామంలో గల ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో సాంప్రదాయాలకు ప్రతీక గా జరుపుకునే రక్షాబంధన్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముడు లా ప్రేమ అనురాగాల సూచికంగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ అని అన్నారు. అనంతరం పాఠశాలలో ఒకరికొకరు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడంలో శ్రద్ధ వహించాలి . ఎంపీడీవో షాకీర్ అలీ..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని పెంచడంలో శ్రద్ధ వహించాలని పేట ఎంపీడీవో షాకీర్ అలీ అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మొక్కలను అందజేశారు.. ప్రతి విద్యార్థి మొక్కలను నాటడంతో పాటు కాపాడుకోవాలన్నారు.. విద్యార్థులు తమ గ్రామాలలో తప్పనిసరిగా మొక్కలను నాటాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం.. ఈ ఓ వెంకట రాములు.. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..

## సమస్య లపై సబ్ కలెక్టర్ ఉమా హారతి ను కలిసిన అలిగే జీవన్.

**మనూర్ , సూర్య మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో పలు సమస్యలపై ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి గారికి కలిసిన న్యాయవాది, ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలిగే జీవన్ నియోజకవర్గ కేంద్రం లో రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సబ్ కలెక్టర్ ఉమహారతి గారికి విన్నవించారు. వెంటనే మారమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, లేని పక్షం లో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తడ్కల్ మండల అధ్యక్షులు లాల్ కుమార్, ఉపధ్యక్షులు అంజి, గంగారాం, రాజు, సాయిలు, డేవిడ్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల కోసం మొబైల్ సైన్స్ వాహనం ప్రారంభం

సంగారెడ్డిమేజర్ న్యూస్.



సంగారెడ్డి జిల్లా పోతుడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొబైల్ సైన్స్ వాహనం గురువారం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. విద్యార్థులకు శాస్త్ర సాంకేతికాన్ని సమీపంగా పరిచయం చేయడం లక్ష్యంగా ఈ మొబైల్ వాహనాన్ని రూపొందించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి కూడా పాల్గొన్నారు. వైద్యుత, రసాయన, భౌతిక, జీవశాస్త్రాలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు సంబంధించిన ప్రదర్శనలతో ఈ వాహన ఉంది.విద్యార్థుల్లో శాస్త్ర పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యం ఈ వినూత్న చొరవ ద్వారా పాఠశాలల దశలకే శాస్త్రాన్ని తీసుకెళ్లి, విద్యార్థుల్లో పరిశోధనా చింతనను పెంచే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులు అమ్మకాలు జరపాలి....

మద్దూర్/మేజర్ న్యూస్...



మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, మర్మాముల గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం లను జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని జే స్వరూప రాణి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకానుదారులు ఈ పాస్ మిషన్ ద్వారా ఎరువులు అమ్మకాలు జరపాలని సూచించారు. డీలర్లు ఎవరైనా యూరియా కొరత సృష్టించిన,అధిక ధరలకు అమ్మిన వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. దుకాణాలలో అమ్మకాలు జరిపిన ఎరువుల స్టాక్ తప్పనిసరిగా రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని ఉన్నట్లు ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ, పిఎసిఎస్ సీఈవో శ్రీధర్, పిఎసిఎస్ స్టాప్ అసిస్టెంట్ వజ్జల ఉపేందర్, మర్మాముల ఆగ్రోస్ ఇంచార్జ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు వజ్రాయుదం లాంటిది

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్

:ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు యొక్క వజ్రాయుదం లాంటిదని రూరల్ ఎంపీడీవో మురళిధర్ శర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నగుండవెల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో నిర్వహించిన మాక్ ఎలక్షన్ ప్రోగ్రాం కు రూరల్ ఎస్సై కె.రాజేష్ తో కలసి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు ప్రాముఖ్యత ను విద్యార్థుల దశ లోనే అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ఓటరుకు ఓటు ఒక ఆయుధం దానిని విచక్షణ తో ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఈసరి రవీందర్, టీచర్లు అరుణ శ్రీ, శివకుమార్, రేణుక మాల, శ్రీనివాస్ రావు, మంజుల, సబిత, చంద్ర శేఖర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ పట్టణంలో పరిసరాల శుభ్రతపై అవగాహన

## మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

తూప్రాన్ : మేజర్ న్యూస్




తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 4 రోజుల పాటు అనగా (మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం) 16 వార్డులలో వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పిలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్ల సమన్వయంతో 16 వార్డులలో వార్డులోని ప్రతి ఇంటికి కలియ తిరుగుతూ వర్షపు నీరు ఇంటి పరిసరాలలో నిల్వ ఉండకుండా నీరు నిల్వ ఉన్నచోట వాటిని తొలగిస్తూ ప్రజలకు సీజనల్ డిసీజెస్ పైన మరియు పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన కల్పించుకుంటూ అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ మరియు మస్కిటో కిల్లింగ్ స్ప్రే, గడ్డి మందును పిచికారి నిర్వహించారు , ఈ మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి 1వ వార్డులో పర్యటించారు, ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, మెప్మా, ఆర్పిలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,రెండవ వార్డులో ఇంటింటికి మొక్కల పంపిణీ బుధవారం మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో మహోత్సవంలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ 50 వేల మొక్కలు టార్గెట్ ఇవ్వగా ఇందులో భాగంగా రెండో వార్డులో చెట్లను పంపిణీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను నాటి మొక్కలను పూర్తిగా బాధ్యత తీసుకొనిచెట్టును బాధ్యతగా పెంచాలని ఆయన పేర్కొన్నారు,

## విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి....

మద్దూర్/మేజర్ న్యూస్...



చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని ఈనెల 12న రెవిన్యూ డివిజన్ జేఏసీ తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని మద్దూరు మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాలలో గల పాఠశాలలు, కళాశాలలకు రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు వెళ్లి విజ్ఞాన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల గతంలో తాలూకాగా ఉండి నేడు పూర్తి అస్తిత్వాన్ని కోల్పోయిందని జేఏసీ నాయకులు అన్నారు. చేర్యాల ప్రాంతాన్ని మూడు ముక్కలు చేసి తీరని అన్యాయం చేశారని వారు విమర్శించారు. 2025 డిసెంబర్ లోపు చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని 2026 లో నియోజకవర్గాల డీలిమిటేషన్ లో రెవెన్యూ డివిజన్ సాధించుకునే అవకాశం ఉంటుందని వారు అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గడిపే రవి, పాకాల ఇసాక్, జంగిల్ యాదగిరి, జేఏసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ డివిజన్ లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలపై రెవెన్యూ అధికారుల ఆకస్మిక తనిఖీ

తూప్రాన్ : మేజర్ న్యూస్

తూప్రాన్ డివిజన్ పరిధిలోని బుధవారం ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ డివిజన్ లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలలో ధరలపై మరియు యూరియాను ను బ్లాకు మార్కెట్ లకు తరలించడం గురించి , రెవెన్యూ అధికారులు ఫెర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రైతులకు అవసరమైన యూరియా సమయానికి సరఫరా అవుతుందా అని నిర్ధారించేందుకు, మరియు ఎరువులను అధిక ధరకు విక్రయించే వ్యాపారులపై నియంత్రణ ఉంచేందుకు ఈ తనిఖీలు నిర్వహించామని ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు.తనిఖీలలో బాగంగా ఎమ్మార్పీ ధర ఒక్క యూరియా బస్తా రూపాయిలు 266 /మరియు హమాలీల ఖర్చు కంటే అధిక ధరకు అమ్మకాలు చేసే వ్యాపారులపై , డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యాపార అవసరాలకు యూరియా ను దారి మళ్లించకుండా యూరియా సరఫరాలో అంతరాయం కలగకుండా చూడటానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకోసమే ఈ తనిఖీ లునిర్వహించారు,

## ఇండస్ట్రియల్ కారిడార్ నిమ్జ్ ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలి.

**గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....

నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సూచించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిమ్జ్ భూ సేకరణ పనులు,నిమ్జ్ ఇండస్ట్రియల్ కారిడార్ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో తీసుకుంటున్న టీజీఐఐసి ప్రాజెక్టు జిల్లా పరిధిలో పారిశ్రామిక కారిడార్, నిమ్జ్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, జిల్లాలో ఉద్యోగ అవకాశాల కల్పనకు మార్గదర్శకంగా నిలువనున్నట్లు తెలిపారు.నిమ్జ్ ప్రాజెక్టు ఫేజ్-1 (మొదటి దశ)కు సంబంధించి బర్దిపూర్, శీలపల్లి గ్రామాల్లో భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశ్రామిక కారిడార్ పరిధిలో వాటర్, రోడ్, ఎలక్ట్రిసిటీ, డ్రెయినేజ్ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు కూడా చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, జహీరాబాద్ నిమ్జ్ ప్రత్యేకాధికారి /ఆర్ డి ఓ రాం రెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ అమ్మాయిల జోలికి వెళ్ళినా తీసుకెళ్లినా జైలుకే ఎస్సై మధుసూదన్ రెడ్డి

కల్హేర్ సూర్య మేజర్ న్యూస్

సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ లో పత్రిక ప్రకటనలో గురువారం ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ యువత మైనర్ అమ్మాయిలను మోసపుచ్చి వెంటపడటం తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు ఎవరైనా మైనర్ అమ్మాయిల జోలికి వెళ్లిన తీసుకెళ్లిన లేదా సహకరించిన ఫోక్స చట్టం ప్రకారం 14 సంవత్సరాలు లేదా యావత్ జీవ శిక్ష పడుతుందన్నారు యువత ఇలాంటి జోలికి వెళ్లి వారి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు అలాగే తల్లిదండ్రులు పిల్లలపై ముఖ్యంగా ఫోన్ వాడకం చాటింగ్ విషయంలో నిగా పెట్టాలని సూచించారు లేకుంటే చెడు వ్యసనాలకు బానిసై పక్కదారి పట్టి భవిష్యత్తు నాశనం చేసుకుంటారని అందుకని తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు